కథలు, స్వప్నకావ్యము, వ్యాసములు

# పానుగంటి లక్ష్మీనరసింహారావు



VVIT
VASIREDDY VENKATADRI INSTITUTE OF TECHNOLOGY

Stories, Swapna Kaavyamu, Essays
**Paanuganti Lakshmi Narasimha Rao**

Editor
Modugula Ravi Krishna
09440320580, 07396100173
ravimodugula@gmail.com

First Print : 2020

Published by :
**VVIT**
Namburu, Guntur Dt.

Publication No. 7

Cover Painting :
R. Giridhar Gowd
96521 39668

Titles Design :
S. Chandra Mohan
94404 59194

Copies : 600

**₹ 200/-**

Sole Distribution :
**Creative Links Publications**
Hyderabad - 501505
Ph : 98480 65658

DTP :
R. Parameswar
99852 97169

Layout :
Lakshmi Prasanna Graphics
98660 16690

Printed at :
Rainbow Print Pack
Hyderabad, T.S.
040-23731620 / 23741620

# విషయసూచిక


మనవి మాటలు రవికృష్ణ 7

## I. కథలు

1. చిన్నకథ 49
2. హిందూగృహిణి 52
3. మేరీనారాయణీయము 56
4. కానుఁగుచెట్టు 60
5. శ్రీరామా! 73
6. జయ సీతారామ్! 85
7. రామరాజు 94
8. రామరామ! 111
9. ప్లీడరుపట్టు 119
10. శివరామా! 132
11. హాస్యకథ 138

## II. స్వప్నకావ్యము

1. సంపాదకుని యుపోద్ఘాతము 142
2. ప్రథమాధ్యాయము 143

## III. వ్యాసములు

1. కవి 163
2. జంటకవులు 167
3. కవుల కొకవిన్నపము 171
4. వచనరచన 177

| | | |
|---|---|---|
| 5. | విమర్శనగ్రంథముల యావశ్యకత | 180 |
| 6. | మతవిషయిక విద్యాభ్యాసము | 183 |
| 7. | మాననష్టపు దావా | 186 |
| 8. | దేశభాష | 190 |
| 9. | అది లేదు | 193 |
| 10. | పురాణపఠనము | 199 |
| 11. | పెద్దన తరవాతి ప్రబంధకవులు | 205 |
| 12. | ప్లేటో అరిస్టాటిలులకు వాదోపవాదములు | 211 |
| 13. | ఆంధ్రప్రబంధములు - పారితోషికములు | 217 |
| 14. | మా ప్రాంతీయ వైద్యకుటుంబములు | 228 |




# మనవిమాటలు

"ఈ నెంబర్ల పుస్తకాలు ఇస్తారా?"

నెంబర్లు వేసిఉన్న చీటి తీసుకొన్నాడు ఉద్యోగి. చూశాడు.

"ఇవి లిటరేచర్ పుస్తకాలు కదా! సైన్సోడివి నీకెందుకు? అలా ఇవ్వరు."

"మా సార్ చదవమన్నారు."

"ఏ సారు?"

"డివిపి సార్ గారు."

"ఇంగ్లీష్ లెక్చరరు తెలుగు పుస్తకాలు చదవమని చెప్పారా?"

కావలసిన పుస్తకాల పేర్లు, నెంబర్లు రాసిన చీటి యిచ్చిన కుర్రాడు నాలుక్కరుచుకొన్నాడు.

"ఇప్పుడే డివిపి సార్ క్లాస్ నుండి వస్తుండటంతో చటుక్కున ఆ సార్ పేరు వచ్చింది. జిఎన్ సార్ తీసుకోమన్నారు."

"థర్డ్ యియర్ వాళ్లకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఎప్పటినుండి పెట్టారు?"

డిగ్రీ విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మొదటి రెండు సంవత్సరాలలోనే. మూడవ సంవత్సరం మొత్తం సబ్జక్టులన్నీ గ్రూపే; భాషలు ఉండవు. మళ్లీ దొరికిపోయాడు కుర్రాడు.

"సార్! ఆ పుస్తకాలు చదవాలనిపించి అడిగాను. దయచేసి ఇవ్వండి, ప్లీజ్." 'అలా రా దారికి' అన్నట్టు ఒక చూపు చూసి పుస్తకాల నంబర్లు వేసి ఉన్న చీటి తీసుకొని లోపలకు వెళ్లి పుస్తకాలు వెతికి, తీసుకువచ్చి రిజిష్టర్‌లో రాస్తూ, "ఇవే పుస్తకాలు రెండుమూడుసార్లు తీసుకొన్నట్లు ఉందే!"అన్నాడు ఉద్యోగి.

కుర్రాడు తిరుగు జవాబు ఇవ్వలేదు.

❖ ❖ ❖

బాపట్ల ఆర్ట్స్ & సైన్స్ కళాశాల గ్రంథాలయంలో అసిస్టెంట్ లైబ్రేరియన్‌కు, నాకూ జరిగిన సంభాషణ అది. కళాశాల గ్రంథాలయంలో 'మనుచరిత్ర–ఎ. పెద్దన', 'పారిజాతాపహరణము–యన్. తిమ్మన', 'కృష్ణపక్షము–డి. కృష్ణశాస్త్రి' లాంటి పద్ధతిలో పెద్ద కేటలాగ్ అచ్చుప్రతులు నాలుగైదు, విద్యార్థుల సౌకర్యార్థం అందుబాటులో ఉండేవి. ఆ కేటలాగ్‌లో ఉన్న ప్రకారం పుస్తకం పేరు, నెంబరు చీటి మీద వేసిస్తే ఉద్యోగి వెతికి తెచ్చి ఇస్తాడు. నెంబరు చాలు. పుస్తకం పేరు కూడా అక్కర్లేదు. ఏ సబ్జెక్టువాళ్లు ఆ సబ్జక్టు పుస్తకాలే తీసుకోవాలని కాబోలు – అసిస్టెంట్ లైబ్రేరియన్ – యాస కొంచెములేని బాసగల నవాబుగారు – తరచూ నాతో 'నీ సబ్జెక్ట్ ఏమిటి? నువ్వు అడిగే పుస్తకాలేమిటి? అలా ఇవ్వరు, ఇవ్వకూడదు' అంటూనే 'ప్లీజ్ సార్' అనగానే లోపలికి వెళ్లి తెచ్చిపెడ్తూండేవాడు.

అలా నేను ఒకటికి మూడుసార్లు తీసుకొని చదివిన పుస్తకాలు మా కాలేజి లైబ్రరీ కేటలాగ్ ప్రకారం పి.ఎల్.ఎన్. రావుగారి సాక్షి వ్యాస సంపుటాలు ఆరు. ఆయనవే కోకిల, విప్రనారాయణ, కంఠాభరణం, ముద్రిక, వీరమతి నాటకాలు. పి.ఎల్.ఎన్. రావు అంటే పానుగంటి లక్ష్మీనరసింహారావు.

"నువ్వు ప్రచురించే పుస్తకాల మనవిమాటలలో సొంతసోది ఎక్కువ అవుతున్నది" అని మిత్రులు అడపాదడపా లాలనగా హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఇక కట్టిపెడతాను.

❖ ❖ ❖

పానుగంటి సాహిత్యాన్ని చదువుతుంటే నన్ను అమితంగా ఆకర్షించిన అంశం అందులోని ధారాళత. జలపాతంలాగా ఉరికే మాటల ఉరవడి. ఎక్కడా మాటల కోసం తడుముకోవడం ఉండదు, అతికించినట్లుండే మాటలు ఉండవు. పరమాణువు మొదలు పరబ్రహ్మము వరకు దేనినైనా సరే వదలకుండా చేసే విమర్శ, గుణాన్ని గుణంగా – దోషాన్ని దోషంగా చూపగల ప్రతిభ, ఎన్నో శాస్త్రాలనుండి ఠక్కున ఉదాహరణలు యిచ్చి ప్రస్తుత విషయంతో అతకగలిగే నేర్పు, గ్రాంథికభాషే అయినా చదవటానికి, అర్థం చేసుకోవటానికి పెద్దగా అవస్థపడనీయక చేయిపుచ్చుకొని తనతో లాక్కుపోతున్నట్లుండే శైలి, దేనినైనా హాస్యంలోకి లాగగల చమత్కృతి; ఇవన్నీ నాకు పరమాద్భుతాన్ని కలిగించేవి.

## చిన్నకథ

మీనాక్షమ్మ తన గదిలోఁ గూరుచుండి బంగారు వస్తువులను వరాహపుఁగట్టచేఁ[1] బరిశుద్ధిపఱచుచున్నది. అట్లు చేసి వజ్రముల దుద్దులను మొరాకో తోలుతోఁ దుడిచి చెవులకుఁ బెట్టుకొని యద్దములో దన నీడను జూచుకొనుచున్నది. వహవ్వా! ఏమి సుందరముగా నున్నది. తన సౌందర్యమును జూచుకొనుచు ఱెప్పపాటు మాత్రము మందహాసము చేసి యంతలో నేదియో విచారము మనమున నావరింప మొగము ముడుచుకొనెను. మొగము ముడుచుకొని నప్పటి కామె సౌందర్యము వింతగనే యున్నది. కమలము వికసించినప్పుడు సుందరమే. ముకుళముగా నున్నను సుందరమే కాదా! తలుపుచాటున నిలువఁబడి యీమె విలాసము చూచుచు భర్త సుందరరావు మురిసిమురిసి పోవుచుండెను. సుందరియగుభార్య దొరకినవానికంటె నదృష్టశాలి యెవ్వఁడని లోలోన ననుకొనుచు నుప్పొంగిపోయెను. ఇంతలో నింటిదాసియైన చంద్రి వచ్చి మీనాక్షమ్మయొద్ద నిలువఁబడి 'అయ్యగా రేరి?' యని యడుగఁ 'బ్రక్కగదిలో నిద్రించుచున్నా'రని యామె చెప్పెను. వా రిట్లు మాటలాడుకొనుచుండిరి.

**మీనా:** చంద్రీ! చెప్పితివటే?

**చంద్రి:** చెప్పితిని.

**మీనా:** ఏమన్నాఁడు?

**చంద్రి:** ఏమనుట కేమున్నది? మీరు వార్త నంపిన తరువాత రాకుండునా?

---

**1.** బంగారు నగలలో చేరిన దుమ్ము, మురికిని తొలగించడానికి ఉపయోగించే సన్నని, మెత్తని వెంట్రుకల కుచ్చువుండే బ్రష్ వరాహపుకట్ట. ఒంటె వెంట్రుకలతో ఆ కుచ్చు చేస్తారని చదివిన జ్ఞాపకం. 'వరాహపుకట్ట' అనే పేరు, ఆ కుచ్చుని పందివెంట్రుకలతో చేస్తారేమో అనే సంశయాన్ని కలిగిస్తున్నది.

# హిందూ గృహిణి

వారు తెలినాటి నియోగులు. వారినే గోలకొండ వేపారులందురు[1]. వారు నూతనముగా వైష్ణవమత స్వీకరణమొనర్చినవారు. మిగుల వృద్ధులు. భర్తకు డెబ్బది యైదు వత్సరములు. భార్య కఱువదితొమ్మిది. వారు పరమదరిద్రులు. వారి కొక్క పుత్త్రుడు. అతని కేఁబదివత్సరము లుండెను. అతనికిఁ బుత్త్రపుత్త్రికా సంతాన మేమియు లేదు. భార్యయందు బద్ధానురాగుఁడై వర్తించుచుండెను. నలువదిరెండు సంవత్సరములు దాటిన పిదప నామె గర్భము ధరించెను. కాక కాక గర్భవతియైనకాంతయం దాకాంతున కెంత యనురాగముండెనో యాతనికే తెలియఁదగినది. నేటికిఁ బౌత్త్రదర్శనమగును గదా యని, వృద్ధదంపతు లుప్పొంగిపోయిరి. కోడలికిఁ బ్రసవవేదన యారంభమయ్యెను. కొడుకు గలుగునని వారు సంతసించుచుండగాఁ గూఁతురు జన్మించెను. దైవకటాక్షమున నికఁముందుఁ బుత్త్రుఁడు కలుగఁగూడదా యని వారుత్తలపడుచున్న చిత్తములను సమాధానపఱచుకొనిరి. పుట్టిన మూఁడవనాఁ డా బిడ్డ చనిపోయెను. ఆఱవనాఁడు సూతికాజ్వరమున బాలెంతరాలు తన తనువు విడిచెను. సంసారవృద్ధి కాలేదని వారిదివఱ కేడ్చుచుండఁగా నిప్పుడిట్లయ్యెను. ఆహా! భగవదనుగ్రహము!

అన్నము తినక, నీరైన ద్రావక, సంతత భార్యాదుఃఖసంతప్తుఁడై, యామె పోయిన మూఁడవమాసమున భర్త కూడఁబోయెను. అయ్యో! ఇఁక నేమున్నది, మనుమరాలు

1. ఆంధ్రదేశాన్ని నైసర్గిక పరిస్థితులనుబట్టి పాకనాడు, వెలనాడు, కమ్మనాడు, రేనాడు, జంతురునాడు, పొత్తపినాడు, తూర్పునాడు, ప్రోలునాడు, పూంగినాడు – మొదలైన నాడులుగా పిలుచుకొన్నారు. వీటిలో తెలినాడు లేదు. పానుగంటివారు తెలంగాణాను తెలినాడు అన్నారా అని అనుమానంగా ఉంది. పూర్వసాహిత్యంలో, శాసనాలలో తెలంగాణాకు తెలుగాణము, తెలుంగాణా, తెలగాణ్యము, తిలింగా, తెలింగా, తెలింగాణా అనే పేర్లు కనబడతాయి, తెలినాడు కనపడదు. గోలకొండవ్యాపారుల గురించి ఈ సంపుటం మనవిమాటలలో వున్నది.

లేదు, కోడలు లేదు, ఉన్న యొక్కకొడుకుకూడ నెగిరిపోయెను. అయ్యో! ఇఁక నేమున్నది? కొడుకా కొడుకా యని యేడ్చుచున్న వృద్ధదంపతులు మాత్రము మిగిలిరి. ఏదియో వైదికవృత్తి చేసికొని దినమున కొక్కరూపాయ తెచ్చి కుటుంబమునకు క్షామబాధ లేకుండఁ గాపాడుచున్న యొక్కకొడుకుగూడ మన్నయినాఁడు. ఓ భగవానుడా! ఆ కుటుంబము గతి యింకనేమి?

ఏమగుట కేమున్నది! డెబ్బదియైదు వత్సరముల యా యపుత్రకుఁడు నడుమున కంగవస్త్రమును జుట్టఁబెట్టుకొని కఱ్ఱ చేతఁబట్టుకొని యింటిలోనున్న నిలువుబోడి రాగిచెంబును జేతబుచ్చుకొని గ్రామమున భిక్షాటన మారంభించెను. నాలుగిండ్లు తిరిగి తవ్వెడు నూకలు తేఁగఁ బుత్రశోకముచేఁ బొగులుచున్న గృహిణి యింత గంజి కాచుచుండెను. అది యొక్కపూట ద్రావి కృష్ణనామస్మరణ మొనర్చు కొనుచు దాటాకుల పంచపాళిలోఁ బడి వారు కాలము గడుపుచుండిరి.

ఇట్లొక్కమాసము గడవకుండానే, యాయనకు వ్యాధి యారంభమయ్యెను. ఆతఁ డీఁతాకుల చాఁపపైఁ బండుకొని జ్వరపీడితుఁడై బాధపడుచుండ, భార్య కాళు లొత్తుచుఁ బైటచెఱఁగున నీఁగలను దోలుచుఁ దలనొత్తుచు నడుమ నడుమ గన్నులొత్తుకొనుచు దైవసముఁడగు భర్త కుపచారము చేయుచుండెను. డెబ్బదియైదేండ్లవాఁడు, ఆఱముగ్గినపండు. జ్వరపీడితుఁడై యున్ననేమి? లంఘనము కట్టవచ్చునా! ఏదైనా గంజి త్రాగుట కీయవలయును గాదా! లేకున్నఁ బ్రాణములు శోషిల్లవా! వృద్ధులకు బాలురకు శోష వచ్చుట యెంతోసేపా! లేచి ప్రొయ్యి మంటవేసి, బియ్యము కొరకు రాగిచెంబు చూడగ దానిలో నొక్కబియ్యపుగింజయైన లేదు. హా! కృష్ణా! యని నాలుగిండ్లకుఁ బోయి పిడికెడు చొప్పున నాలుగు పిడికిళ్ల బియ్యము పైటలోఁ బోసి తెచ్చి, గంజికాచి యిచ్చి, భర్తపైఁ జేయి వైచుకొని యెట్లున్నది, యెట్లున్నదని నడుమ నడుమ నడుగుచు, నప్పుడప్పు డాతనికిఁ బోసిన చెమ్మటను బైఁటచెఱఁగున నిమ్మళముగా నొత్తుచు, నిలువేల్పులకు మ్రొక్కుకొనుచు భర్తప్రక్కను గూరుచుండి యాతని సేవించుచుండెను. ఇంకను రెండు పిడికిళ్ల బియ్యమింటిలో నున్నవి. అవి వండుకొని తాను భుజించిన యెడల రాత్రి భర్త కిచ్చుటకు వేడిగంజిమెదుకు లుండవని యామె భుజింపక యూరకుండెను. భర్తకుఁ జెమ్మట బాగుగాఁ బట్టుచున్నది. జ్వరము వదలుచున్నదని భార్య సంతసించెను. కాని యాతనిమాటలో యేటఁబడుచున్నది. అప్పుడు భార్యను జూచి యాతఁడిట్లనియెను.

# కానుఁగుచెట్టు

నక్కదోసకాయ యూరుఁగాయ[1], గోఁగుకూరపచ్చడి, బఱ్ఱెపెరుఁగు అంతే. అంతకంటె నక్కడ నేమి దొఱకును? అవే పంచభక్ష్య పరమాన్నములు. ఇట్లనుదినము వేళపాళ యనిలేక కొర్నిపాటి సుబ్బరాజుగా రన్నప్రదాన మాచరించుచుండిరి. అన్నము జొన్నయన్నము. విస్తరి బొద్దుమేడియాకువిస్తరి. ఉప్పు ఱాతియుప్పు. నీరు దిగుడుబావి నీరు. ఇప్పటి మాటయా? దాదాపుగా నూఱేండ్ల క్రిందటిమాట. ముప్పది సంవత్సరము లిట్లా బ్రాహ్మణుఁ డన్నప్రదాన మొనర్చినాఁడు. మహానుభావుఁడు. నిర్గర్వుఁడు. నల్వురు మోయఁదగిన చొప్పమోపును తానే పొలమునుండి తలపైఁ బెట్టుకొని తెచ్చి బఱ్ఱెలకు వేయును. వాని పాలు పాలికాఁపులచేఁ బిదికింపక తానే పిదుకును. ఇంట నందఱు కాతనిభార్యయే వంట చేయును. వంటలక్కలుకాని, నీళ్లబ్రాహ్మణులుకాని వారి కెవ్వరును లేరు. ఉంచుకొనవలసిన యావశ్యకతయు వారికి లేదు. తమ ఇంటిపని నౌకరిచేఁ జేయించుట వారు తప్పుగ భావించుచుండెడివారు. పచనాదికృత్యములను బైవారిచేఁ గూలిపెట్టి చేయించిన ఎడల నతిథిపూజాఫలము పరిపూర్ణముగఁ దమకు సిద్ధింపదేమో యని వారికి భయము. పాలుమాలిక లేక, యొడలు దాఁచుకొనక భూతసంతుష్టి చేయుటయే పుణ్యకార్యమని నమ్మి వారట్లు చేసిరి.

---

**1.** నక్కదోసకాయ కొంచెం పొడవుగా, పైన చారలతో ఉంటుంది. బాగా ముదిరాక, కాయను కొరికితే పులుపు తగిలేది. ముక్క గట్టిగా ఉంటుంది. అందువలన మామిడి, ఉసిరి లాగా ఆవపెట్టి భద్రపరిచేవారు. అయితే వాటిలాగా సంవత్సరంపాటు నిలవ ఉండదు. మూడు, నాలుగు నెలలు మాత్రమే చెడిపోకుండా ఉండేది. ఒకప్పుడు నక్కదోసకాయలను కృష్ణాజిల్లా మెట్టప్రాంతాల నుండి ఎద్దులబండ్లపై తీసుకొచ్చి గుంటూరు మాగాణిప్రాంతాలలో ధాన్యానికి, బియ్యానికి కట్లు లెక్కన (ఒక కట్టుకి మూడు కిలోలు) అమ్మేవారు. 10, 15 కట్లు కొనుక్కొని, బూడిద పూసి ఇంట్లో ఏదో మూల దొర్లించి పెట్టేవారు. 2 నెలలకి పైగా పాడవకుండా ఉండేవి.

మగనికిఁ దనకుఁ దవ్వెడు బియ్యము కుతకుత లాడించుటకే ఈ కాలపుఁ గులకాంతల కోపిక లేదు. దొడ్డిలో దాసి. వీధిగుమ్మములో సేవకుఁడు. ఇంటిలో వంటలక్క. ఇంత పైబలగ మున్నఁగాని యాలుమగనికంటె నెక్కువలేని ఇద్దఱ కాపుర మీ దినములలోఁ గడతేరకుండనున్నది. పంచపాళిలో నారవైచిన బట్ట భటునిపాలు. పెరటిలోఁ బారవైచిన తప్పెల దాసిపాలు. పడమటింటిలోని పప్పు నేయి సామాను బాపనక్కపాలు. అమ్మగారు పడుకటింటిలో నౌరంగజేబు నవలను[2] జదువుచు నావులింతలపాలు. అయ్యగా రణాబిళ్లపై సంతకములతో నప్పులపాలు. ఇంతే కదా ఇప్పటి సంసారముల సౌభాగ్యము! అతిథిపూజ లేదు సరే కదా – పతి విస్తరిలోఁ బచ్చడి మెదుకులయినఁ జేసిపెట్టిన దేది? వంటబ్రాహ్మియొద్దఁ గూరుచుండు నెడల మొగము మెఱుఁగు కఱఁగి పోవునప్పుడు మగని మొగాన నింక మొద్దులు కాని మఱియేమున్నది? ప్రాసయతి మంజరీద్విపదలో నుండవచ్చునో లేదో తెలియును గాని, పప్పునుడికిన తఱువాత నుప్పు వేయవలయునో – యుడుకక ముందు వేయవలయునో తెలియదు. ఉండలు జిల్లెడుగాయలు కాకుండ నత్తెసరు వేయగల యమ్మగా రన్నపూర్ణాదేవిగారు. వంటయింటిలోని ప్రాణాహుతులతోను బజారులోని కారపుఁబూస తోను గాపురము లెట్లో జరుగుచున్నవి. జరుగక మానునా? కాలచక్రము నెవ రడ్డగలరు? ఆయు వుండగా నెవరేమి చేయఁగలరు? మగల బ్రదుకులే ఇట్లు దిగనాఱునప్పుడు మఱఁదుల, బావల, యత్తల బ్రదుకు లడుగవలయునా?

కాని యాహా! ఏమి దుర్గమ్మ! దూపాటి సీమనుండి వచ్చినవాఁ డొకడు, నల్లమలనుండి వచ్చినవాఁ డొకడు, కోనసీమనుండి వచ్చినవాఁ డొకడు, పలనాటిసీమ నుండి వచ్చినవాఁ డొకడు, ఇట్లెందఱో యతిథులై రాగా, వారి కందఱకు బహు పరిశుభ్రముగా వండి, భర్త కుట్టి సిద్ధపఱచియుంచిన యాకులలో వడ్డించి, వారు సంతుష్టిగఁ భుజించిన తరువాతఁ దాను భుజించును. ఇట్లొక్క దినమా? ఒక్క మాసమా? ఒక్క సంవత్సరమా? ఆఁడుదాని పరిపూర్ణసాహాయ్యము లేకుండ బ్రహ్మ దేవుఁడైన నన్నప్రదాన మాచరింపలేఁడు. అన్నప్రదాన పుణ్యమంతయు నంగనదే.

ఇఁక నీ యతిథులకు సాయంకాలమున మూఁడుగంట లగుటతోడనే– అనుపఁగాయ దినములలో తంపటివైచిన యనుపగుగ్గిళ్లు – లేజొన్నకంకుల దినములలో

---

**2.** ఈ కథాకాలానికి తెలుగువారు 'ఔరంగజేబు' పేరుతో రాసిన నవల ఏదీ లేదని, బెంగాలీ నుండి అనువదించిన నవల అయి ఉండాలని 'తెలుగులో నవలావికాసం' రాసిన మొదలి నాగభూషణశర్మగారు అన్నారు.

# శ్రీరామా!

“ఓలమ్మోయి! ఓలప్పోయి” యని కీళ్లనెప్పులచే మూల్గుచు నులక మంచముపై బరచిన ప్రాంతకంబళిపైఁ జిన్నపీఁటఁ దలక్రిందఁ బెట్టుకొని ప్రక్కబారుగఁ బండుకొని యున్న మొసలిమొగపుఁ జంద్రవదన కుడిచీలమండ కమృతాంజ నమును రాయుచు రామరావు కాళ్లకడనున్న చేఁదత్రాళ్ల వరుసపై బొటనవ్రేళ్ల మోపి కూరుచుండెను. “అబ్బ! నిమ్మళమయ్యా యని చెప్పఁగ నంతగట్టిగ రాచెదవేల? మనుష్యుఁడవు కావా? దున్నపోతవా?” యని యా వృద్ధవేశ్యామాత రామరావును దిట్టి యెడమపాదముతో నట్టె తన్నెను. సుఖాసీనుడుఁ కాకపోవుటచే కాఁబోలు హఠాత్తుగ లభించిన పాదతాడనమున నాతఁడు మంచమునుండి క్రిందికిఁ బడిపోయెను. పడుచువాడు కావున వెంటనే కందుకమువలెఁ బైకుబికి “నన్నుఁ దన్నెదవా” యని యాతఁడు ముసలిదానిపై దీంగ్రించెను.

“ఏమోగోల! దిక్కుమాలిన కొంప–ఎండవేళ రవంతసేపు నడుము వ్రాల్చెద నన్న నొక్కటేయల్లరి కదా! మీ మొగములు మండ” యనుచుఁ జివాలున గదితలుపు తెఱచి, యెడమయరచేతి నెండకాపునకై చికిలికన్నుల కడ్డము పెట్టుకొని, పైఁట మోచేతి లోవంపువఱకు జాఱి వ్రేలాడ, నిదురమబ్బున వదలిపోయిన కచ్చును బ్రక్కబారున వంగి కుడిచేత సర్దుకొనుచు గదిముందరి చిన్నయరుగు మీదికి వచ్చి సరసిజాక్షి నిలవబడెను. “సరమ్మా! చూచినావంటె! నీ మగఁడు నన్నుఁ గొట్టబోవు చున్నాఁ”డని కూఁతుతోఁ దల్లి మొఱపెట్టుకొనెను. “నన్నుఁ దన్నినప్పుడు నేను దానిపైఁ గోపపడుట తప్పా?”యని రామరావు తనకు జరిగిన పరాభవమును సరసిజాక్షితో విన్నవించు కొనెను. “నేను నిన్నుఁ దన్నితినా? ఒట్టుపెట్టుకొని చెప్పఁగలవా? ఒక్క కొడుకును బెట్టుకొని బ్రదుకుచున్నావు. అడ్డుగోడమీఁది చీట్లపేక నెత్తిపై బెట్టుకొని ప్రమాణము చేయు”మని చంద్రవదన రామరావును గద్దించెను. “అత్తయల్లుర పరిహాసములా? ఏడ్చినట్లేయున్నది. నీకు సిగ్గు లేదు. అతనికి సిగ్గు లేదు. తిండికిఁ బూటకూటింటికిఁ బోయినవాఁడవు వెంటనే రాక యింతయాలస్య మేల చేసితివి? ఇంటికిఁ బోయితివి కాబోలు? నీ యిల్లు మాసిపోను! నిన్నెంత నెత్తిమీద బెట్టుకొన్నను, నీ కింటిదృష్టి మాత్రము చచ్చిననైన వదలదు. నాకే బుద్ధి లేక వలపులాడినై దేవులాడుచున్నాను”

# స్వప్నకావ్యము

## సంపాదకుని యుపోద్ఘాతము

నా మిత్రుఁ డొకదినమున నుదయముననే నాయింటికి వచ్చి "రాత్రి నాకుఁ జిత్రమగు స్వప్నము వచ్చినది. దానిని నీవు స్వప్నకావ్య మనునొక చిన్నగ్రంథము నేకాశ్వాసముగా వ్రాయవలయును. నేను నూతనముగ ఛందస్సు నేర్చుకొని యిప్పు డిప్పుడే గీతము లల్లుట కలవాటుపడుచున్నాను. గ్రంథరచనకు నాకింక సమర్థత తక్కువ. నాటకరచనయందు నీవు కొంతయలవాటు కలవాఁడ వగుటచే నుక్తిప్రత్యుక్తుల సందర్భము నీవెఱుఁగుదు వని నిన్నిట్లు కోరితిని" అని చెప్పి స్వప్నము నామూలాగ్రముగా వెల్లడించెను.

నేనిట్లంటిని. "స్వప్నములో మనస్సు హేతుబద్ధమై యుండదు. స్వచ్ఛందముగ ఉండును. నీ స్వప్నములోఁ గొంతభాగము సహేతుకమై సహజమై సందర్భసమన్వితమై యున్నది. నాకచ్చుటమాత్రము సందేహముగ నున్నది."

ఈ మాటలు విని యాతఁ డిట్లనియెను. "కన్నెత్రాడు త్రెంపుకొని కాళ్లు గుదులుదీఱఁ బఱుఁగెత్తు నాఁదూడ, బొమ్మజెముడుకంపలవెంటఁ, బొలముల వెంటఁ బడుట యెంత సహజమో, రాజమార్గము వెంటఁ బాహాటముగా సూటిగాఁ బోవుట కూడ నంత సహజమే యగును. కావున నీవు సందేహింపవలదు."

అప్పు డాతని మాటల కీయకొని యిటులంటిని. "నీవు నాతో జెప్పిన మాటలనే వ్రాసెదను. గ్రంథమున నా సొంతమేమియుఁ జేర్పను. నీవు నాయొద్దఁ గూరుచుండుము. ఇప్పుడే వ్రాసెదను."

అట్లీ గ్రంథమును వ్రాసితిని. స్వప్నసంపాదకుఁడు నా మిత్రుఁడు. స్వప్నకావ్య సంపాదకుఁడను నేను. దీనిలోని యభిప్రాయముల మంచిచెడ్డల కాతఁడే బాధ్యుఁడు. పాపము! ఆతఁడు మాత్రమెట్లు బాధ్యుఁడు? స్వప్న మాతని కట్లు వచ్చినది.

భారతకవులలో నిద్ద తీస్వప్నకావ్యమునఁ బాత్రములుగా వత్తురు. వారి మాటల వలన, వారి నడువడులు పాఠకులు సులభముగా గ్రహింపఁగలరు. కాని వారెట్టి నడత కలవారో మన మెఱుఁగము. స్వప్నసంపాదకుఁడు మాత్ర మాకవు లట్టినడువడి కలవారని తలఁచినట్లు మనమెంచుటకు మాత్రము కొంత యవకాశ మున్నది. అది సత్యమో యసత్యమో యెవరు చెప్పఁగలరు? స్వప్నము మట్టునకు మాత్రము సత్యము. వ్యవహారమందైనను సత్యమనక తీఱని యీ జగత్తు స్వప్నమని మహాజ్ఞాను లుపదేశించుచుండఁగా, మహాజ్ఞానినైన *(మహా+అజ్ఞాని)* నేను స్వప్నము సత్యమని చెప్పవలసి వచ్చినందులకుఁ బాఠకులు నన్ను క్షమింతురు గాక.

20-3-1918 పా. లక్ష్మీనరసింహారావు
పీఠికాపురము సంపాదకుడు

## ప్రథమాధ్యాయము

తొల్లి నిత్యమందాగ్ని బాధాసమాలబ్ధనిఖిలస్వప్నపరిపాటీవిచిత్రుం డగునా మిత్రుఁడు, నాకుపదేశించినరీతిగా నేను నా మిత్రులకు విన్నవించుకొను కావ్యకథా క్రమం బెట్టిదనిన –

రాత్రి పండ్రెండుగంట లయినది. తరువాతఁ బండ్రెండు దెబ్బల టొకాయింపై నది. కోటబురుజునుండి 'ధమధమధమ్, ధమధమధమ్' అని నౌబత్తు బజాయింపులు కప్పదాఁటులవలెఁ గర్ణములఁ బడుచున్నవి. వాని నడుమను సన్నసన్నగా, మెల్లమెల్లగా సన్నాయివాదము తీఁగ ప్రాఁకినట్లు ప్రాఁకుచున్నది. ఈ నాదద్వయమును సుతిగా, మద్దెలగా నంగీకరించి, గొంతు సవరించుకొని మోర మింటికెత్తి, వీథికుక్క, పైస్థాయిలో ముఖారిరాగ మందుకొని చౌకపుధోరణితో సంగీతకాలక్షేప మారంభించినది. కంటికలక వలె గాన మంటురోగమగుటచేఁ బ్రక్కసందులలోని పాటగాండ్రు సరసకళాగానధోరణిని శక్తివంచన లేకుండ జబాబుసంగతులను శరపరంపరలుగ విడుచుట వింటిని. ఈ తోఁకనాటకుల పాటలనాటకము విని వెగటు చెంది కాఁబోలుఁ జిరకాలము నుండి ప్రక్కయింటిపాడుదొడ్డిలో నుండి తీతువొకటి "టిట్టిట్టీ' యని వెక్కిరించుచున్నది. ఆహా! ఒకరిపాటయన్న నొకరికి నచ్చదుకదా! ఆహాహా! ఒకరి కవిత్వమన్న నొకరికి మొదలే నచ్చదు కదా! ఈ యవకతవక లక్షణము–ఈ దిక్కుమాలినయసూయ–ఒక్క మనుష్య జాతికి మాత్రమేకాదా? పశువులలోఁగూడ నీ పాపమా? పక్షులలోఁగూడ నీ ప్రారబ్ధమా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Panuganti+Lakshmi+Narasimha+Rao**

* * *